తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

వరంగల్ - ఆదిలాబాద్

హన్మకొండ | జనగాం | ములుగు | నిర్మల్ | మంచిర్యాల | ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి | కొమురం భీం ఆసిఫాబాద్ | మహబూబాబాద్

ఆదివారం

18 జనవరి 2026

పేజీలు : 08




## మేడారంపై పోలీసుల డేగ కన్ను

- కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను పరిశీలించిన మంత్రి సీతక్క
- 450 సీసీ కెమెరాలతో కట్టుదిట్టమైన నిఘా
- భద్రతా విషయంలో ఎలాంటి రాజీ వద్దు

**ములుగు బ్యూరో (జనంసాక్షి) :** మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ మహా జాతర సందర్భంగా శాంతి భద్రతల ఏర్పాట్లపై రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ప్రత్యేక దృష్టి సారించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మేడారంలో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను సందర్శించి, అక్కడి నుంచి కొనసాగుతున్న భద్రత ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు.

వార్త మెయిన్ 12లో

## ద్విచక్ర వాహనాల ఘరానా దొంగ అరెస్టు

- 4 లక్షల విలువచేసే, 12 ద్విచక్ర వాహనాలు స్వాధీనం
- 12 మంది అరెస్ట్
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్




**ఆదిలాబాద్ ప్రతినిధి (జనంసాక్షి) :** జిల్లాలో వరుసగా ద్విచక్రవాహనాలు దొంగతనాలకు పాల్పడుతున్న ఘరానా దొంగను శనివారం జిల్లా పోలీసులు పట్టుకుని అరెస్టు చేశారు. ఈమేరకు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ స్థానిక టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు.

వార్త మెయిన్ 7లో

## భూపాలపల్లి మున్సిపాలిటీని నెంబర్ వన్‌గా తీర్చిదిద్దుతా

- మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తా
- రూ.50కోట్లతో అభివృద్ధి పనులు చేస్తున్నాం
- సీఎం నిధులతో మరింత అభివృద్ధి
- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు
- మున్సిపాలిటీ పరిధిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



వార్త మెయిన్ 7లో

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** అభివృద్ధిలో భూపాలపల్లి మున్సిపాలిటీకి ఢోకా లేదని, రాష్ట్రం లోనే ఈ మున్సిపాలిటీని నెంబర్ వన్ గా తీర్చిదిద్దుతానని, మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని, ఇప్పటికే రూ.50కోట్లతో అభివృద్ధి పనులు చేయడం జరుగుతుందని, సీఎం నిధుల నుండి వంద కోట్లు మంజూరు చేయించి మరింత అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.

## మున్సిపాలిటీ వార్డులకు రిజర్వేషన్లు ఖరారు

- జిల్లా కలెక్టర్ సమక్షంలో డ్రా పద్ధతిన కేటాయింపు
- 30వార్డుల్లో 15 స్థానాలు జనరల్, బీసీలకు 7, ఎస్సీలకు 6, ఎస్టీలకు 2



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 30 వార్డులకు సంబంధించిన రిజర్వేషన్ల ప్రక్రియను శనివారం ఐడీఓసి కార్యాలయంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీలోని 30 వార్డులకు గాను, ఎస్టీలకు 2, ఎస్సీలకు 6, బిసిలకు 7 కేటాయించగా, 15 స్థానాలు జనరల్ కు కేటాయించినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. అదేవిధంగా ఎస్టీ వార్డుల్లో ఒక మహిళకు, ఎస్సి వార్డుల్లో ముగ్గురు మహిళలకు, బిసి కేటాయించిన 7 స్థానాల్లో ముగ్గురు మహిళలకు, 15 జనరల్ స్థానాల్లో 8మంది మహిళలకు రిజర్వేషన్లు కేటాయించినట్లు తెలిపారు. రిజర్వేషన్ల కేటాయింపు ప్రక్రియను గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో వీడియో గ్రఫీ మధ్య డ్రా పద్ధతిలో నిర్వహించినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

**వార్డుల వారీగా రిజర్వేషన్ల వివరాలు ఇవే..**

భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 30 వార్డులకు డ్రా పద్ధతిన కేటాయించిన రిజర్వేషన్ల వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి. 1వ వార్డు (జనరల్ మహిళ), 2వ వార్డు (బీసీ జనరల్), 3వ వార్డు (జనరల్), 4వ వార్డు (బీసీ జనరల్), 5వ వార్డు (ఎస్సీ జనరల్), 6వ వార్డు (బీసీ మహిళ), 7వ వార్డు (జనరల్ మహిళ), 8వ వార్డు (ఎస్సీ మహిళ), 9వ వార్డు (జనరల్), 10వ వార్డు (జనరల్ మహిళ), 11వ వార్డు (జనరల్), 12వ వార్డు (జనరల్), 13వ వార్డు (జనరల్), 14వ వార్డు (జనరల్ మహిళ), 15వ వార్డు (ఎస్సీ జనరల్), 16వ వార్డు (జనరల్ మహిళ), 17వ వార్డు (జనరల్ మహిళ), 18వ వార్డు (బీసీ జనరల్), 19వ వార్డు (జనరల్), 20వ వార్డు (ఎస్టి జనరల్), 21వ వార్డు (ఎస్టి మహిళ), 22వ వార్డు (బీసీ మహిళ), 23వ వార్డు (జనరల్ మహిళ), 24వ వార్డు (బీసీ మహిళ), 25వ వార్డు (జనరల్ మహిళ), 26వ వార్డు (ఎస్సీ మహిళ), 27వ వార్డు (ఎస్సీ మహిళ), 28వ వార్డు (ఎస్సీ జనరల్), 29వ వార్డు (జనరల్), 30వ వార్డు (బీసీ జనరల్) కు కేటాయించారు. రిజర్వేషన్లు ఖరారు కావడంతో ఆయా పార్టీల నేతల్లో కొందరికి అనుకూలం, మరికొందరికి ప్రతికూల పరిస్థితులు ఏర్పడ్డాయి. దీంతో ఆశావాహులు తర్జనభజన పడుతున్నారు.



## 15 ఏండ్ల నిరీక్షణకు ముగింపు

- ఎమ్మార్వో మానవీయ చొరవకు పట్టా న్యాయం
- ప్రజలకు దగ్గరైన పరిపాలనకు ఇది ఉదాహరణ
- క్షేత్రస్థాయిలో మార్పు తీసుకొచ్చిన రెవెన్యూ అధికారి
- భూభారతి పోర్టల్‌తో భూహక్కు భరోసా
- ఎమ్మార్వో చొరవకు పలువురి అభినందనలు

**పర్వతగిరి, జనవరి 17 (జనంసాక్షి) :** వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలో ఎమ్మార్వో చూపిన మానవీయ చొరవ, పరిపాలనా నిబద్ధత రాష్ట్ర ప్రభుత్వ "ప్రజా పాలన" లక్ష్యాలకు ప్రతిబింబంగా నిలుస్తోంది.

వార్త మెయిన్ 7లో

# పిఎస్‌లో షెడ్ నిర్మాణానికి సంఘమిత్ర ట్రస్ట్ ఆర్థిక సహాయం




**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** భూపాలపల్లి పోలీస్ స్టేషన్ ఆవరణలో షెడ్డు నిర్మాణానికి ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందని సంఘమిత్ర ట్రస్ట్ చైర్మన్ గుర్రపు రవీందర్ శనివారం తెలిపారు. భూపాలపల్లి పోలీస్ స్టేషన్ ఆవరణలో అవసరాల నిమిత్తం వచ్చే ప్రజల కోసం షెడ్డు నిర్మాణానికి సంఘమిత్ర ట్రస్ట్ ఇచ్చిన చెక్కును భూపాలపల్లి సంఘమిత్ర కళాశాల ప్రిన్సిపాల్ ఎలుగూరి హరికృష్ణ భూపాలపల్లి పట్టణ సీఐ నరేష్ కుమార్ కు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా సంఘమిత్ర ట్రస్ట్ చైర్మన్ రవీందర్ మాట్లాడుతూ భూపాలపల్లి సిఐ గత కొన్ని రోజుల క్రితం షెడ్డు నిర్మాణానికి ఆర్థిక సహాయాన్ని కోరగా రూ.15 వేలు అందజేయడం జరిగిందని, నిరుపేద ప్రజలకు సంఘమిత్ర ట్రస్ట్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘమిత్ర కళాశాల లెక్చరర్స్ భూపాల్ రెడ్డి, కళ్లెపు రాజు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత అవగాహన సదస్సు



**శాయంపేట ,జనవరి 17 (జనంసాక్షి):** శాయంపేట మండల కేంద్రంలో అరైవ్ ఆలైవ్ రోడ్డు భద్రత అవగాహన సదస్సు లో భాగంగా శాయంపేట సిఐ రంజిత్ రావు మరియు శాయంపేట ఎస్సై పరమేశ్వర్ శాయంపేట గర్ల్స్ వెల్ఫేర్ స్కూల్ లో డ్రాయింగ్, ఎస్సే రైటింగ్ కంపిటిషన్ లను నిర్వహించి, గెలిచినా వారికీ ప్రైజెస్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. కాట్రపల్లి లో మహిళలకి ముగ్గుల పోటీలు నిర్వహించి, గెలిచిన వారికి బహుమతులు ఇవ్వడం జరిగిందని స్థానిక సీఐ రంజిత్ రావు తెలిపారు.

# మహిళా సంఘానికి రూ.15 వేల విలువ చేసే కుర్చీల బహుకరణ



**చెన్నారావుపేట, జనవరి 17(జనంసాక్షి):** మహిళా సంఘానికి దాత రూ. 15 వేల విలువగల కుర్చీలను బహుకరించాడు.

నూతనంగా లింగగిరి గ్రామ సర్పం చ్ గా ఎన్నికైన మేడబోయిన రజిత-కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి బొకే ఇచ్చి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం మహిళా సంఘం వారు మీటింగ్ కి వచ్చినప్పుడు కింద కూర్చోడానికి చాలా ఇబ్బంది పడుతున్నారని చెప్పగానే వెంటనే స్పందించిన సర్పంచ్ రజిత-కుమార్ ఊరు క్షేమం కోరే ప్రముఖ దాతను సంప్రదించి అడిగిన వెంటనే రూ. 15వేల విలువగల 25 కుర్చీలు ఇచ్చి తన దాతృత్వాన్ని చాటుకున్నాడు. ఇంతటి మంచి కార్యక్రమానికి చేయూతనిచ్చిన అయన మంచి హృదయానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామని సర్పంచ్ రజిత-కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం తిలక్ కుమార్, సీసీలు కట్టయ్య, మాదారపు మాణిక్యం, గ్రామ సిరివెన్నెల సంఘం అధ్యక్షురాలు పులి కవిత, చెన్నకేశవ సంఘం అధ్యక్షురాలు దొడ్డ రాణి, సిఏలు రొట్టె లత, అనుముల అశ్విని, ఉప సర్పంచ్ సప్పిడి ప్రియాంక నరేష్, బిఆర్ఎస్ మండల కార్యదర్శి మాదారపు శ్రీనివాస్, వార్డ్ మెంబర్స్ పులి కవిత రమేష్, మాధారపు నరసింహులు, కర్మాల అఖిల్, పరకాల రాజన్న, పొన్నాల మోహన్, గట్టు విష్ణు, అనుమల అశోక్, సాధబోయిన అశోక్, రాకం వేణు, మండల యూత్ ప్రధాన కార్యదర్శి దాసరి రాము, కనుకుల శ్రీనివాస్, కడగండ్ల కుమారస్వామి, మహిళా సంఘం సభ్యులు, పాల్గొన్నారు.

# వైభోపేతంగా ముగిసిన శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి జాతర...!


### దేవతామూర్తులను గ్రామంలో ఊరేగించిన గ్రామస్తులు...
### మొక్కులు చెల్లించుకున్న గ్రామస్తులు, భక్తులు..



**చెన్నారావుపేట, జనవరి 17 (జనంసాక్షి):** మండలంలోని లింగగిరి గ్రామం లో ప్రతి ఏడాది సంక్రాంతి పండుగను పురస్కరించుకొని నిర్వహించే శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి జాతర అత్యంత వైభోపేతంగా ముగిసింది. శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామికి శుక్రవారం సాయంత్రం ఆలయ కమిటీ బాధ్యులు ప్రత్యేక అభిషేక కార్యక్రమాలను నిర్వహించారు. గుడి ప్రధాన అర్చకులు శ్రీమన్ రామాచార్యులు, వేద పండితులు భరత్ వాజ్‌లు వేదమంత్రోచ్ఛారణల నడుమ ప్రత్యేక పూజా కార్యక్రమాలను చేపట్టారు. అనంతరం శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి దేవతామూర్తులను ట్రాక్టర్ పై గ్రామంలో ఊరేగించారు. గ్రామస్తులు దేవతామూర్తుల ఊరేగింపు ట్రాక్టర్ ముందు నీళు ఆరబోస్తూ మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం దేవతామూర్తుల విగ్రహాలను గుడిలో భద్రపరిచారు. దీంతో నాలుగు రోజుల పాటు అంగరంగ వైభవంగా లింగగిరి గుట్టపై జరిగిన జాతర ముగిసిపోయింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మెడబోయిన రజిత కుమార్, గ్రామ ఉపసర్పంచ్ సబ్బిడి ప్రియాంక నరేష్, మాజీ ఎంపీటీసీ పరకాల లక్ష్మి రాజన్న, మాజీ సర్పంచులు మాదారపు భాస్కర్, బొమ్మనపల్లి గణేష్, చీకటి వెంకటేశ్వర్లు, బూరుగు సూరయ్య, మాదారపు శ్రీనివాస్, మంద సోమయ్య, వార్డు సభ్యులు కాయితోజు హైమ శ్రీనివాస్, పెరుమాండ్ల సునీత సారంగం, తాడెం ప్రభాకర్, మల్లెం సాగర్ కడగండ్ల ఎల్లమ్మ యాకయ్య పులి కవితా రమేష్ మాదారపు బాబు కర్మాల అఖిల్ ఈసంపల్లి మమత బిక్షపతి, గ్రామస్తులు, భక్తులు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పార్టీలకు అతీతంగా ప్రజా సంక్షేమం

### ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



**పరకాల, జనవరి 17 (జనంసాక్షి):** పార్టీలకతీతంగా లబ్ధిదారులకు సంక్షేమ పథకాలను అందిస్తున్నామని, ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. శనివారం పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో పరకాల టౌన్, పరకాల,నడికూడ మండలాలకు చెందిన 123 మంది లబ్ధిదారులకు 1కోటి23 లక్షల 14వేల 268 రూ విలువ గల కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్ చెక్కులను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మొత్తం కళ్యాణ లక్ష్మి ద్వారా 2576 మందికి 25కోట్ల 78లక్షల 98వేల816 రూ విలువగల చెక్కులను పంపిణీ చేశామని అన్నారు.పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నామన్నారు.ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదిగడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని,కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ పథకం పేదింటి ఆడబిడ్డల పెళ్ళికి వరంగా మారిందన్నారు.పేదల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదని తెలిపారు.పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుందని, ఇది ప్రజల ప్రభుత్వం అని అన్నారు.గత ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి వల్ల కళ్యాణ లక్ష్మి చెక్కులు ఆలస్యం అయ్యాయని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో సకాలంలో లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను అందేలా కృషి చేస్తున్నామని అన్నారు.పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుందని, ఇది ప్రజల ప్రభుత్వం అని అన్నారు. అనంతరం పరకాల పట్టణ కేంద్రంలో అమరవీరుల భవనం నందు వయోవృద్ధుల డేకేర్ సెంటర్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు. వయోవృద్ధుల సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల, నడికూడ తహసిల్దార్లు విజయలక్ష్మి, రాణి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ పరకాల మండల అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి, నడికూడ మండల అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంక్ అకౌంట్ ఉన్న ప్రతి ఒక్కరికి జీవిత బీమా ఉండాలి

### అబ్బాయిపాలెం గ్రామ సర్పంచ్ బోడ సోమన్న



**మరిపెడ జనవరి 17 (జనంసాక్షి):** బ్యాంక్ ఎకౌంటు ఉన్న ప్రతి ఖాతాదా రులు జీవిత బీమా తీసుకోవాలని దీంతో ఆ కుటుంబానికి రక్షణగా ఉంటుం దని అబ్బాయి పాలెం గ్రామ సర్పంచ్ బోడ సోమన్న అన్నారు. శనివారం మరిపెడ మండలం అబ్బాయిపాలెం గ్రామపంచాయతీ పరిధిలో విలేజ్ లెవల్ ఫైనానస్ లీట్రసీ క్యాంపు నిర్వహించిన ఆర్థిక అక్షరాస్యత కేంద్ర కౌన్సిలర్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సోమన్న అధ్యక్షత వహిస్తూ అధ్యక్షత వహించిన గ్రామ సర్పంచ్ బోడ సోమన్న అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సి ఎస్ పి శైలజ సి ఎఫ్ ఎల్ కౌన్సెలర్ యం ప్రభాకర్ వై అనూష,లు మాట్లాడుతూ బ్యాంకు అకౌంట్ కలిగిన ప్రతి వ్యక్తి ప్రధాన మంత్రి సురక్ష భీమా యోజన, జీవన్ జ్యోతి భీమా యోజన కలిగి ఉండాలని కోరారు. అలాగే బ్యాంకు సేవలు వినియోగించు కుంటు సైబర్ నేరలు డిజిటల్ అరెస్ట్ పట్ల అప్రమత్తంగా ఉంటూ రుణాలు ఇన్సూరెన్స్ కలిగి బ్యాంక్ పట్ల స్నేహపూర్వక బంధం కలిగి ఉండాలని తెలియజేశారు. సైబర్ ఫ్రాడ్ జరిగిన వెంటనే 1930 టోల్ ఫ్రీ పిర్యాదు చేయవలసిందిగా వారు కోరారు. సోషల్ మీడియాలో వచ్చేటువంటి అనవసరమైన ఏ పి కే ఫైల్స్ నీ ఓపెన్ చేయకూడదు అని సూచించారు. చిన్న పిల్లల భవిష్యత్తు కోసం సుకన్య సమృద్ధి యోజన , ఎన్ పి ఎస్ వాసచల్య స్కీమ్ గురించి వివరించారు. యూత్ పిల్లలు అనవసరమైన లోన్స్ అప్ లో లోన్ తీసుకోకూడదు బెట్టింగ్ కీ బానిస కాకూడదన్నారు. భవిష్యత్ తరాలకు యువత స్వయం ఉపాధి కోసం లోన్స్ తీసుకోని అభివృద్ధి పదంలో సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో మరిపెడ ఆర్థిక అక్షరాస్యత కేంద్రం కౌన్సిలర్లు యం ప్రభాకర్, సి హెచ్ సైదులు, వై అనూష, గ్రామిఖ్య సంఘం వివో అధ్యక్షురాలు ఎస్.కె చాందిని, గ్రామ ఉప సర్పంచ్ షరీఫ్, ఫీల్డ్ అసిస్టెంట్ రాయల రవి, సీనియర్ జర్నలిస్ట్ జిన్నా లచ్చయ్య, వార్డు సభ్యులు జినక ఉపేందర్, సి ఎస్ పి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కోర్ట్ కేసులో ఉన్న భూమిలో అక్రమ నిర్మాణ పనులు ఆపాలి

- తహాశీల్దార్ కి వినతి పత్రం అందజేసిన పడిగేల కుటుంబ సభ్యులు

సారంగాపూర్, జనవరి17 (జనం సాక్షి) సారంగాపూర్: మండల కేంద్రంలోని తమ సొంత భూమి స్థలంలో నిర్మిస్తున్న శివాజీ విగ్రహ పనులను నిలిపివేయాలని కోరుతూ పడిగేల కుటుంబ సభ్యులు మనోహర్, సుధాకర్ శనివారం తాసిల్దార్ సంధ్యారాణి కి వినతిపత్రం అందజేశారు. ఈ




సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రంలోని సర్వే నంబర్ 1038 లో ఒక ఎకరం 1.19 గుంటలు భూమి ఉంది. ఈ స్థలాన్ని కొందరు ఆక్రమించుకునే ప్రయత్నం చేయగా కోర్టు స్టే విధించింది. ఇట్టి స్థలంలో ఎటువంటి నిర్మాణాలు చేపట్టరాదని అలాంటి స్థలంలో కొందరు ఎటువంటి అనుమతులు లేకుండా శివాజీ విగ్రహ ప్రతిష్ఠాపనకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ స్థలంలో అక్రమంగా ఎలాంటి నిర్మాణాలు చేపట్టకుండా చర్యలు తీసుకోవాలని సారంగాపూర్ తాసిల్దార్ సంధ్యారాణి కి వినతి పత్రం అందజేశారు.



## సిఎం సహాయనిధి పేదలకు వరంలాంటిది

- బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్

నేరడిగొండ జనవరి17(జనంసాక్షి):సిఎం సహాయనిధి పేదలకు వరంలాంటిదని బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ అన్నారు.శనివారం రోజున మండలంలోని క్యాంప్ కార్యాలయంలో ఇచ్చోడ మండలంలోని సిరిచల్మ గ్రామానికి చెందిన చెరుకు రాజశేఖర్ కి సీఎం సహాయ నిధి క్రింద మంజూరైన రూ.24వేలు రూపాయల విలువగల చెక్కును ఆడే గజేందర్ అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం సహాయనిధి పేదలకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో బోథ్ నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు బద్దం పోతారెడ్డి సీనియర్ నాయకులు ఖాజా భాయ్ రమేష్ సురేష్ దినేష్ కళ్యాణ్ ధనరాజ్ విజయ్ రాజేష్ తదితరు ఉన్నారు.



## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

తొర్రూరు , జనవరి 17 (జనం సాక్షి) : తొర్రూరు మండలంలోని అమ్మాపురం గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన రాగి తిరుమల చారి ఇటీవల గుండెపోటుతో మరణించారు. వారి కుటుంబ దినస్థితి చూసి నవయుగ యూత్ అధ్యక్షుడు మార్క ప్రకాష్ గౌడ్ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. స్పందించిన దాతలు, గ్రామస్తులు ముందు కొచ్చి తమ వంతు సమకూర్చిన రూ.32 వేల నగదును శనివారం సర్పంచ్ ముద్దం సునీత వీరారెడ్డి, మాజీ సర్పంచ్ కడెం యాకయ్య, షాట్ అధ్యక్షులు తీగల కృష్ణారెడ్డిల ఆధ్వర్యంలో ఆ కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా షాట్ అధ్యక్షుడు తీగల కృష్ణారెడ్డి మాట్లాడుతూ... తిరుమల చారి అకాల మరణంతో కుటుంబం దిక్కుతోచని స్థితిలో ఉందని, వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉండి అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో నవయుగ యూత్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పట్టణంలో సాయి ప్రేమ వాహిని రథం..



రామకృష్ణాపూర్, జనవరి 17(జనంసాక్షి): పుట్టపర్తి సాయి బాబా ప్రేమవాహిని రథం శనివారం పట్టణంలోకి వచ్చిన సందర్భంగా పట్టణ సాయి భక్తులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ నలుమూలల ప్రజలు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. గత సంవత్సరం ఏప్రిల్ లో ప్రారంభమైన ప్రేమ రథం, పట్టణంలోకి రావడం శుభకరం అన్నారు. స్వాగతం పలికిన వారిలో సాయి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బాల్క సుమన్ హయంలోనే జరిగిన అభివృద్ధి

మంత్రి హయాంలో శూన్యం

రామకృష్ణాపూర్, జనవరి 17(జనంసాక్షి): పుర పరిధిలో మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ హయాంలోనే జరిగిన అభివృద్ధి తప్ప, ఇప్పటి వరకు మంత్రి వివేక్ హయాంలో అభివృద్ధి శూన్యమని నియోజకవర్గ సీనియర్ నాయకులు డా. రాజారమేష్ అన్నారు. పట్టణ వ్యాపార సముదాయాలలో గత బిఆర్ఎస్ హయంలో జరిగిన అభివృద్ధిని స్థానిక నాయకులతో కలిసి శనివారం వివరించారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్, స్మశాన వాటిక, మహిళా, కమ్యూనిటీ భవనాల నిర్మాణాలను కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డుకోవడం విడ్డూరం అన్నారు. పట్టణ సింగరేణి చరిత్రలో ఇండ్ల పట్టాలను ఇప్పించిన ఘనత ఎమ్మెల్యే బాల్క సుమన్ కు మాత్రమే



దక్కిందన్నారు. గత అభివృద్ధి పనులను ప్రారంభిస్తూ ప్రస్తుత ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని అభివృద్ధి పేరిట మంత్రి శంకుస్థాపనలు చేస్తున్నారని, ఈ శంకుస్థాపనలు కార్యముఖం దాల్చవని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కంభగోని సుదర్శన్ గౌడ్, నాయకులు రామిడి కుమార్, పారుపల్లి తిరుపతి, అనిల్ రావు, రెవెల్లి ఓదెలు, జిలకర మహేష్, గద్దం రాజు, చంద్రకిరణ్, రామిడి లక్ష్మీకాంత్ పాల్గొన్నారు.



## జనంసాక్షి క్యాలెండర్ ఆవిష్కరణ

ములుగు బ్యూరో (జనంసాక్షి) : జనం సాక్షి దినపత్రిక 2026 క్యాలెండర్ ను ములుగు జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కొమురవెల్లి రమేష్ ఆవిష్కరించారు.

# రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి ఆర్రైవ్ ఆలైవ్ ప్రోగ్రాం

సారంగాపూర్,జనవరి17(జనం సాక్షి) : సారంగాపూర్ పోలీస్ ఆధ్వర్యంలో బీరవెల్లి జడ్పీస్ పాఠశాలలో లో "రోడ్డు భద్రత - మన బాధ్యత" పైన విద్యార్థిని విద్యార్థులకు వ్యాస రచన మరియు చిత్ర లేఖన పోటీల నిర్వహణ. రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించి ప్రజల ప్రాణ భద్రతను కాపాడాలనే లక్ష్యంతో తెలంగాణ పోలీస్, రవాణా, ఆరోగ్య శాఖలు సంయుక్తంగా అరైవ్ అలైవ్ -- 2026 పేరిట 10 రోజుల రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమం మూడో రోజులో భాగంగా, నిర్మల్ జిల్లా ఎస్పీ డా,, జానకీ షర్మిల ఆదేశాల మేరకు ఈరోజు సారంగాపూర్ ఎస్సై శ్రీకాంత్ ఆధ్వర్యంలో బీరవెల్లి పాఠశాలలో లో "రోడ్డు భద్రత - మన బాధ్యత" పైన విద్యార్థిని విద్యార్థులకు వ్యాస రచన మరియు చిత్ర లేఖన పోటీలు నిర్వహించడం జరిగింది.



విద్యార్థులకు రోడ్డు భద్రత నియమాల గురించి క్లుప్తంగా వివరించడం జరిగింది.మరియు పోటీల్లో ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్ సాయన్న, పోలీసు సిబ్బంది ఆకాష్ ,ప్రణీత్ రెడ్డి,వినిల్,మాధవ్, పాల్గొన్నారు.

## ఎమ్సిహెచ్‌కు శాంత ఫౌండేషన్ వైద్య పరికరాల విరాళం



నిర్మల్ రూరల్, జనవరి 17 (జనంసాక్షి): పట్టణంలోని మెడికల్ కాలేజ్ ఆసుపత్రి (ఎమ్సిహెచ్)కు సిర్గాపూర్‌కు చెందిన శాంత ఫౌండేషన్ ఆధ్వర్యంలో కీలకమైన వైద్య పరికరాలను విరాళంగా అందజేశారు. ఫౌండేషన్ ఉపాధ్యక్షురాలు అధికారి మాధవి లత, విజయ్ కుమార్‌లు ఆసుపత్రికి రెండు ఫీటల్ డాప్లర్లు, ఒక మల్టీ పారామీటర్ మానిటర్‌ను అందజేయడం విశేషం. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న పేద, మధ్యతరగతి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు తమ వంతు సహకారం ఎల్లప్పుడూ కొనసాగిస్తామని తెలిపారు. ముఖ్యంగా తల్లి-శిశు సంరక్షణలో ఈ పరికరాలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కాలేజ్ ఆసుపత్రి వైద్యులు డా. గోపాల్ సింగ్ దాతలను అభినందిస్తూ, శాంత ఫౌండేషన్ చేసిన సేవాభావం అభినందనీయమని అన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు ఆసుపత్రిలో వైద్య సేవల నాణ్యతను మరింత పెంచుతాయని తెలిపారు.

# మద్యం మత్తులో పురుగుల మందు సేవించి యువకుడు మృతి

భీమిని జనవరి 17 (జనంసాక్షి) : భీమిని మండలంలోని మామిడి కూడా గ్రామానికి చెందిన నికోడి పున్నం 35 మద్యానికి బానిసై తరచు భార్యతో గొడవ పడుతూ భార్యపై హిస్టారీతిన దాడి చేసేవాడు దీంతో విసుగు పుట్టిన భార్య గురువారం తన తల్లి గారి ఇంటికి వెళ్లడంతో మనస్తాపానికి గురైన మృతుడు శుక్రవారం విపరీతంగా మద్యం సేవించి



మద్యం మత్తులో పురుగుల మందు సేవించాడు ఇది గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే ఆసుపత్రికి తరలించగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై విజయ్ కుమార్ తెలిపారు మృతుని భార్య శారద ఇచ్చిన ఫిర్యాదు మేరకు శవ పంచానామా పంచానామా నిర్వహించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# జిల్లాలో మున్సిపల్ వార్డుల రిజర్వేషన్ల ఖరారు

- **జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల, జనవరి 17 (జనంసాక్షి):** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని మున్సిపల్ వార్డుల రిజర్వేషన్లు ఖరారు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మహమ్మద్ విలాయత్ అలీ లతో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జిల్లాలోని మున్సిపల్ వార్డుల వారీగా రిజర్వేషన్ కేటాయింపు ప్రక్రియ నిర్వహించారు. ఈ



సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 60 డివిజన్లు, బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలో 34 వార్డులు, చెన్నూర్ మున్సిపల్ పరిధిలో 18 వార్డులు, క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలో 22 వార్డులు, లక్షెట్టిపేట మున్సిపల్ పరిధిలో 15 వార్డులకు రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. షెడ్యూల్డ్ కులములు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతులు, జనరల్ మహిళ, జనరల్ స్థానాలకు రిజర్వేషన్లు కేటాయించడం జరిగిందని తెలిపారు. రిజర్వేషన్ ప్రక్రియ పూర్తి పారదర్శకంగా జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్లు, ఎన్నికల విభాగం అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ పార్టీలో చేరిక

- **మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో చేరిక**

**గూడూరు,జనవరి17(జనంసాక్షి):** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం దామరవంచ గ్రామంలో చెందిన వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు మహబూబాబాద్ మాజీ శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్ సమక్షంలో బి ఆర్ఎస్ పార్టీలో చేరారని దామరవంచ మాజీ ఎంపీటీసీ స్వాతి రవి నాయక్ తెలిపారు. ఈసందర్భంగా పార్టీలో చేరిన గుడిమెట్ల నరేష్ తో పాటు మరికొంత మంది చేరారని తెలిపారు. ఈసందర్భంగా వారికీ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో మళ్ళీ తెలంగాణ లో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని, బిఆర్ఎస్ అధికారంలోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని అన్నారు. ఈకార్యక్రమంలో గాదె నరసింహారెడ్డి, వార్డుమెంబర్ గాదె వెంకటరెడ్డి,నాయకులు భాషిపాక ఉపేందర్, గుండ్రపల్లి నరేష్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కెనాల్ హద్దుల నిర్ణయంలో అధికారుల తీరు సరైంది కాదు

- **నల్లబెల్లి గ్రామాన్నే లక్ష్యంగా చేసుకోవడం వెనక రాజకీయ ఒత్తిళ్లు**
- **బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బానోత్ సారంగపాణి**

**నల్లబెల్లి, జనవరి 17 (జనంసాక్షి):** ఎస్సారెస్పీ కెనాల్ హద్దుల నిర్ణయంలో అధికారుల తీరు సరైంది కాదని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బానోత్ సారంగ పాణి ఆరోపించారు. శనివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అతను మాట్లాడుతూ డిబిఎం 38 కెనాల్ భూముల పరిరక్షణ విషయంలో ఇరిగేషన్ అధికారులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సొంత గ్రామమైన నల్లబెల్లినే లక్ష్యంగా చేసుకోవడం వెనక రాజకీయ ఒత్తిళ్లు ఉన్నాయని స్పష్టంగా తెలుస్తుందన్నారు. బాధితులకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. కెనాల్ భూముల పరిరక్షణకు బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడు కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం మండల నాయకులు కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్, ఊడుగుల ప్రవీణ్ గౌడ్, గందె శ్రీనివాస్ గుప్తా, జన్ను జయరావు, నాగేల్లి ప్రకాష్, గుండాల కుమారస్వామి, సర్పంచ్ పులి రమేష్ గౌడ్, క్యాతం శ్రీనివాస్, గుమ్మడి వేణు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల ముందు మోరీలు వేయించిన ఇండిపెండెంట్ అభ్యర్థి...



చెన్నారావుపేట, జనవరి 17 ( జనం సాక్షి): మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికలలో ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసిన బొమ్మెర స్వప్న నరేందర్ పాఠశాలల్లోకి వరద నీరు వెళ్లకుండా విద్యార్థులు ఇబ్బందులు పడకుండా ఉండడం కోసం శనివారం జిల్లా పరిషత్, ప్రాథమిక పాఠశాలల ముందు మోరీలు వేయించారు. ఎన్నికల ముందు హామీ ఇవ్వడంతో ఇచ్చిన హామీని నెరవేర్చారు. ఈ సందర్భంగా బొమ్మెర స్వప్న నరేందర్ మాట్లాడుతూ గెలుపు, ఓటములు సహజమని, సమాజ సేవ చేయడంలో ఎల్లవేళలా ముందు ఉంటానని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తేజావత్ జయ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్ రెడ్డిలు మాట్లాడుతూ పాఠశాలల అభివృద్ధికి తన వంతుగా సహకరించిన స్వప్న నరేందర్ కు అభినందనలు తెలిపారు. ప్రజలు,యువకులు గ్రామ అభివృద్ధి కోసం, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కలామ్స్ ఫౌండేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఎండి భాషమీయా, పరికి మధుకర్, ఉపాధ్యాయులు, పెద్దలు చిలపాక మొగిలి, బొమ్మెర కొమ్మాలు, రెడ్డబోయిన కుమార్ స్వామి, నవీన్ల రవికుమార్, సుమన్, సురేష్, రాజేందర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీలో విద్యుత్ ఆటంకం లేకుండా బూస్టర్ ప్రారంభించిన విజేందర్ రెడ్డి

**గంగారం జనవరి 17 (జనం సాక్షి) :** మండల కేంద్రం లోని స్థానిక విద్యుత్ ఉప కేంద్రం లో నూతన 5ఎంవిఏ బుస్టర్ ని జిల్లా విద్యుత్ అధికారి పి. విజేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఏజెన్సీ మండలం లో విద్యుత్ ని ఆటంకం కలగకుండా ఉండేందుకు ప్రత్యేక చొరవ తీసుకుంటున్నట్లు తెలిపారు. నూతన బుస్టర్ విద్యుత్ ఓల్టేజ్ హేచ్చు తగ్గులు కాకుండా విద్యుత్ సరైన సామర్థ్యంతో దృడంగా ఉంటుందని అన్నారు. మండల ప్రజల సౌకర్యర్థం విద్యుత్ శాఖ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో డిఇ కోటేశ్వరరావు, ఏడిఇ లు రాములు,భీమ్ సింగ్,ఏఇ లు



సురేష్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సీఎం కప్-2025 క్రీడా పోటీల నిర్వహణ



**కౌటాల జనవరి 17 (జనంసాక్షి) :** స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సెకండ్ ఎడిషన్ -- చీఫ్ మినిస్టర్ కప్--2025 స్టేట్ లెవెల్ క్రీడా పోటీలను పురస్కరించుకొని శనివారం మండలంలోని కన్నెపల్లి గ్రామంలో వాలీబాల్ పోటీలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ వాలీబాల్ పోటీలను కన్నెపల్లి గ్రామ సర్పంచ్ మోర్లె పార్వతి ప్రారంభించి, యువత క్రీడల్లో రాణించి రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు. క్రీడల ద్వారా శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, ఐక్యత పెరుగుతుందని పేర్కొన్నారు. గ్రామ పెద్దలు, యువకులు, క్రీడాకారులు పెద్ద సంఖ్యలో హాజరై పోటీలను ఉత్సాహం గా తిలకించారు. గ్రామ స్థాయిలో క్రీడలకు ఇలాంటి ప్రోత్సాహం లభించడం పట్ల యువత ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మోర్లె సమత, గ్రామ సెక్రెటరీ సాయికృష్ణ, మాలి సంఘం యువజన అధ్యక్షులు మోర్లె పాండురంగ్, వార్డు సభ్యులు చెన్నూరి తిరుమలేష్, సోనూలే గణేష్, అవునురీ వెంకటేష్, అలాగే మందాడే విజయ్, జునారీ భీంరావు, నాగోషే దశరథ్, జూనారి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట, వర్ధన్నపేట మున్సిపాలిటీల రిజర్వేషన్ల ఖరారు

**వరంగల్ ప్రతినిధి, జనవరి (జనంసాక్షి):** వరంగల్ జిల్లాలోని వర్ధన్నపేట, నర్సంపేట మున్సిపాలిటీలకు సంబంధించిన వార్డు రిజర్వేషన్ల ప్రక్రియను శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మున్సిపల్ ఎన్నికల వార్డులకు డ్రా పద్ధతిలో రిజర్వేషన్లను కేటాయించారు. వర్ధన్నపేట మున్సిపాలిటీ (12 వార్డులు) ఎస్టీ : 2, 7, 8 (3), వార్డులను,ఎస్సీ : 1, 12 (2) బీసీ : 11(1) జనరల్ : 3, 4, 5, 6, 9, 10(6) 50 శాతం మహిళా రిజర్వేషన్ ప్రకారం 2, 4, 5, 9, 10, 12(6) వార్డులు మహిళలకు కేటాయించబడినట్లు తెలిపారు. నర్సంపేట మున్సిపాలిటీ (30 వార్డులు) ఎస్టీ (3) : 12, 13, 16, వార్డులనుఎస్సీ (4) : 5, 22, 23, 30 వార్డులను, బీసీ (8) : 3, 8, 19, 24, 25, 27, 28, 29 వార్డులను,జనరల్ (15) : 1, 2, 4, 6, 7, 9, 10, 11, 14, 15, 17, 18, 20, 21, 26 వార్డులను, 50 శాతం మహిళా రిజర్వేషన్ ప్రకారం డ్రా పద్ధతిలో 12, 5, 23, 8, 25, 27, 28, 1, 2, 9, 11, 14, 18, 20, 26 (15)వార్డులను మహిళలకు కేటాయించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ, రిజర్వేషన్ల ప్రక్రియను నిబంధనల మేరకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో, వీడియో గ్రాఫీ మధ్య లాటరీ పద్ధతిలో పారదర్శకంగా నిర్వహించామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, వరంగల్ ఆర్డీవో సుమ, వర్ధన్నపేట నర్సంపేట మున్సిపల్ కమిషనర్లు సుధీర్ కుమార్, భాస్కర్‌తో పాటు గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.